R.No.M 3152. Estd. 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 17 సంచిక 27	శుక్రవారం - 5-7-46 - నెల్లూరు.	వెల 0—1—0

రంధ్రాన్వేషి ★

★ ప్రకాశం పంతులమీద విశ్వాసంవుంది.

—హేళికుడు.

రాఘవయ్యగారు జవాబుచెప్పినారు:

ఇంతవరకు వెన్నెలగంటి రాఘవయ్యగారిపై విమర్శనలకు జవాబు చెప్పనుగాలేదు. మంత్రివర్గముపై విశ్వాసముఅన్న సాకుతో పత్రంవద్ద ఒక సభ జరిపినారు. అందు వారు యధాప్రకారమైన తిట్లు లోకలోకల్ మాట్లాడుతూ జమీన్‌రైతు వ్రాతలన్నీ అంగీకరిస్తూ వాటికి వేరేఅర్థంమాత్రం చెప్పి తప్పించుకోదలచినారు. అందు వారు ఎంతవరకు కృతకృత్యులయినారో చూస్తాం!

ప్రకాశంపై విశ్వాసం:

ఆంధ్రులకు (ప్రజాబాహుళ్యానికి ఆంధ్రకేసరిపై వున్న విశ్వాసాన్ని అందజేసుకోని ప్రతిపక్షీల పాలించదలచుకోవడంలో రాఘవయ్యగారు వుత్తర్లు లుకాలేరు.

అసలు ప్రకాశంగారిపై ఎవరికీ అవిశ్వాసంలేదు. విషమపరిస్థితులలో ప్రధాని అయినదానికి ప్రశంసిస్తాం. అయినతర్వాత, మహాత్ముని మాననపుత్రుడు రాజాజీ చేయదలచుకొనని పనులు చేస్తున్నందులకు రాఘవయ్యగారికంటె ఎక్కువగా మేమూ సంతోషిస్తున్నాం. మద్యపాననిషేధం ఒకపెట్టున నాలుగు జిల్లాలలో చేయలేకపోవడం కేసరిత్వానికి సూచన. న్యాయశాఖవిభజన ప్రశంసనీయం. అట్లనే ప్రతివిషయంలో ఇతరరాష్ట్రాలకు మార్గదిద్దబెడ్తూ హైకమాండును ఎదిరించిన మచ్చుమాపుకొంటున్నారు ప్రకాశంగారు, ఇదిచూచి ఉప్పొంగని ఆంధ్రుడుంటాడా?

కాని, విలరిణలేక ప్రతిపక్షీం నర్దుకోలేకపోవడమే ప్రకాశంగారి లోపము.

ఇది ఇట్లుండనీయండి! ఒకవేళ ప్రధానిరాజకీయ ప్రతిపక్షీయు ఆయనకు వ్యతిరేకంగా చేయదలచుకొనగానే బ్రహ్మహత్య గోహత్యలనడం అగాయిత్యం. ప్రజల తప్పుత్రోవనబెట్టడం ఇంతమాత్రాన వీరంతరు ఆంధ్రమాతకు ద్రోహులౌతారా? అసలు ఆంధ్రఅరవ అనడం కాంగ్రెసువారికి, ముఖ్యంగా పదవులలోవున్న రాఘవయ్యలోటి వారలకు అపచారదోషము మాపాదిస్తుంది. కులతత్వాలకంటె యిది హీనము. జాతీయతకు ద్రోహము! అరవైతేనేమి తెలుగైతేనేమి కాంగ్రెసువారుకారా? రాఘవయ్యగారు తనకు గతికల్పించిన ప్రకాశంగారిని పూజిస్తే, వ్యతిరేకించను ఇతరులకుగూడ హక్కువున్నది. ఈ సాకుతో పెడత్రోవబట్టడం మంచిదిగాదు.

జమీన్‌రైతుకు కల్చర్ లేదు.

రాఘవయ్యగారి ఉపన్యాసాలే, ఛలోక్తులతో నిండివుంటవి. ఇక వీరు యితరులను కల్చర్‌లేదనటం హాస్యాస్పదం. సంస్కారం-సంస్కృతి లేదనడమే. అవి లేకపోవడానికి ఉదాహరణాలు, ఆయనకు చదువుపుండినా, జమీన్‌రైతుకు చదువులేదనడమే అజ్ఞానం, చదువుకున్న వీరప్రవర్తన ఇంతవరకు యీయనకు కీర్తిని గూర్చలేకపోతున్నది.

లంచాలు - పీజాలు.

రాఘవయ్యగారు ఇంతవరకుతీసుకొన్నవి పీజాల క్రింద జమలట! సరే! కురుగంటి అన్నట్లు యింతవరకు వీరి పీజాలమొత్తం ఎప్పుడైన 200 లు దాటిందా? ఇక యిప్పుడు తెగతేరకు చేయవలసిన పిచ్చలూడు మెర్చిపీటీపనుకు 650 ఫీజా? (మాట్లాడుకొన్నది 1000 అనిన్నీ మిగతకు చెప్పిసంపినట్లు వీరే యితరులతో చెప్పివున్నారు) అదిగాక యిందు ఒక పరమరహస్యమున్నది. కాంగ్రెసుమంత్రులు మరలశిక్షలు రద్దుచేయ సంకల్పించుకొన్నది. ప్రతి ఎం. ఎల్. ఏ. కి తెలుసును. యీలోపలనే రాఘవయ్యగారు వకాలతు పట్టినారు. ప్రకాశం నాయకుడైనది మొదలు తానే ఛీఫ్ సెక్రటరీఅని, ప్రకాశం తాను గిరిచనగీలు దాటదని, కేంద్రానికి గిరిగారుపోతే తానే మంత్రి అవుతానని, చాటుచుండిన రాఘవయ్యగారు సాధించలేని పనులుంటవా? అని సామాన్యప్రజ అనుకోదా? కాబట్టి యీఫీజు నిరికిపున్నదని చాటుచుండిన పొతపనుకు ప్రేమియంగా యివ్వబడింది అని లోకులు అర్థంచేసుకోలేరా?

ఇది పోనీయండి, సెక్రటరీ అయినతర్వాత మైకా గనివిషయం రు 100 లు తీసుకోవడం. అవని గిరిగారిదగ్గర ప్రయత్నించడం సకీలపనిక్రిందనే వస్తుందనడం లోకుల అవివేకులను చేయడమే! ఉద్యోగంలోవుండి వకాలతు ఎట్లా పట్టగలరు?

గ్రామవసూళ్లు:

ఇదిగాక గ్రామానికి 50 వంతున చేసినవసూళ్లు సంఘానికి అట! ఈ సంఘంలో కాంగ్రెసు విరోధులు, అన్నిను ప్రముఖులను బెట్టడం ఏమిసబబు. ఎలెక్షనులో పిలిసహాయం కోరిన బలరామరెడ్డిని తూర్పారబట్టిరే. ఇప్పుడు కాంగ్రెసువారిని కాదని యితరుల చేర్చడం ఏమి అవుతుంది? నిశితోద్దు కాంగ్రెస్‌పేర ధనం వసూలు. కాని, కాంగ్రెసుకు యిందులో తొక్కములేకపోవడము కాంగ్రెసు సూత్రాంకే వ్యతిరేకం. పిహారులో యిటువంటి పనులు నిషేధింపబడినా యిక్కడ వీరుసాగించి తన ఆర్థికం ఉద్యోగంగోచెట్టడం సిరంకుశము.

ఇవి పోనీయండి. ఏటి అవతలవారు యిపతల సంఘాలలో ఎట్లా చేరగలరు? వారిని యీ సంఘాలలో చేరమనడం. అంటే 50/- అడగడం ఏపద్దుక్రింద జమవ్రాయాలి? ఇదిగాక మంత్రితో మనవి చేసుకోవాలంటే పీజాతీగిపున్నారు దీనిసంగతేమి?

రా ఘ వ య్య గా రే వ క్లీ కు గా

" నేను పేదవాడను—ఇట్లా వసూలుచేయకపోతే ఎట్లా? నన్ను కదిపెట్టుకొనివున్న వాళ్ళ పోషణ ఎట్లా " అని వాదించినారు. ఈ విష్యావట్యానికి వందనాలు. ఇక జమీన్‌వ్రాతలకు కల్చర్ లేకపోయింది ఎక్కడ? వీరికున్నది ఎక్కడ?

ఈవిధంగా యీపత్రికవ్రాతల అంగీకరిస్తూ వారి నిర్వచనం చెప్పినారు. మాఅర్థం మేము చెప్పినాము. ఇక విజ్ఞులైన పాఠకులే సత్యాసత్యాల తేల్చుకోండి.

లోకాభిరామాయణం.

చుండి	*	వైస్రాయికి గుండెలున్నయి?
జ	*	ఆంధ్రరాష్ట్రపతి ఆదేశాన్ని ఆచరించండి.
గ	*	జిట్టీజ్ నిధానమంటే — కరువులేనిప్రపంచం.
న్ని	*	అందరి ప్రకటనలూ అమరుడనేగదా టోనుబాబు.
ధం.		

భారతఖండంలు దక్కని పాడియావు! హిందువులు, ముస్లిములు లేగదూడలై గుడుచుచుండగానికుకుచున్నారు పాలు గొల్లవారు తెల్లవారు మూతులు బిగియగట్టి!. కీ. శే. చిలకమర్తి.

నేడు హిందువులు ముస్లిములు లేగదూడలుకారు. వారిలో మంచి గిత్తలు, కోడెలు తయారైనవి టీ-అంకెటీ ఆదేపని. మనమూతులు బిగియగట్టి! భారత కామధేనువును పిండగల తెల్లగొల్లవెవరూ ఇపుడు లేరుగాని, రాజకీయ ఇంద్రజాలిక విద్యం ద్వారా మనకు కనుకట్టువేసి కార్యంసాధించుకపోదామనే శ్వేతవినోదులు లేకపోలేదు.

అట్టివినోదులు ముగ్గురువచ్చి, తమ విద్యలన్నీ ప్రదర్శించి, మెప్పించి (?). మొన్ననే తిరిగి లండన్ వెళ్ళినారు. వారిప్రదర్శనాయింపు నమ్మి విశేష ఫలప్రదం కాలేదు. వారిపాచిక పారలేదు. వారు సూచించిన దావిధారత రాజ్యాంగపథకపు సారాంశాన్ని అంగీకరించాము. కాని దానికి వారిచ్చిన లేక ఇవ్వండిన అన్వయాన్ని ఒప్పుకోలేదు. రాష్ట్రకూటముల వర్గీకరణ స్వేచ్ఛగా ఏర్పడవలెనని మన మతం. యూరపియన్లు రాజ్యాంగ రచనాసంఘ సరిహద్దుల నుంచి దరోజావ్ అనిగూడా మన పట్టుదల, మన దేశీయులు కానివారు మన రాజ్యాంగ రచనకు అనర్హులు.

తాత్కాలిక కేంద్ర జాతీయప్రభుత్వ నిర్మాణంలో బ్రిటిష్ రాంత్రిక విశారదత్వం, సింధు లక్కారిపై పుత్యం దయల్చదినవి. అట్లే మొదటయిచ్చిన హామీని తుంగల్లో తొక్కి, జిన్నాసాహెబ్‌నియంతకు వీటో అధికారంయిచ్చి కాంగ్రెసును అల్లరిపెడదామని దొరలు ఎత్తువేసినారు. సూక్ష్మగ్రాహి, దీర్ఘదర్శియగు మన నాయకోత్తముడు మహాత్మాగాంధికి అవలీలగా బ్రిటిష్ మన తత్వం అర్థమైపోయింది. 'నాప్రాణం పోయినాసరే, జాతీయ ముస్లిమును విడువను' అన్నాడాయన. కాంగ్రెసు గట్టిగా పట్టుబట్టింది. దానిపట్టు నెగ్గింది. జిన్నాసాహెబ్ ఆరంభశూరత్వం విడువ

—కొరవ 6-వ పేజీలో

ట్రంకురోడ్డు ప్రచారు.

ఇది నిజమేనా?

మంత్రి గిరిగారి ప్రచారంలో మిగిలిన పైశ్రోతుపనుల నియ్యంకుడు వెన్నెలగంటివారు కాంగ్రెస్ కమిటీ ఎన్నికల ప్రచారానికిగా కమ్యూనిస్టు దుప్వారు అల్లయ్యకారుకు ఉపయోగించినారటనే

ఎర్రజెండాలకు వారుకపడిన కమ్యూనిస్టు కారుకు కాంగ్రెస్‌జండా కట్టగానే ట్రంకురోడ్డులో నిలిచిపోయినదటనే

ఏమయ్యా. కమ్యూనిస్టుల బాకులుంటిట్టి వాళ్ల కారు ఎట్లా ఉపయోగించినావని అంటే. స్నేహం అంటారటనే రాఘవయ్యగారు.

యీస్నేహం యితరులు చేయరాదా?

* * *

ఎలెక్షన్ అనీసముగా నియమింపబడిన బత్తిన రామకృష్ణారెడ్డి, రాఘవయ్యలోగూడ ప్రత్యక్ష ప్రచారం. కమ్యూనిస్టుకారులో చేయడం ఆశాస్త్రీయం అటనే!

* * *

రాఘవయ్యగారు ఏర్పరచిన వర్తకసంఘంలో ఒకరు, ఇంకొకవర్తకుడు యినుముడు పట్నంలోనే అమ్ముకొని వచ్చినారన్న సంగతి వెల్లడించినందులకు కాకులు పొడిచినట్లు పొడిచినారటనే సంపీయులు.

వీరేనా దొంగమార్కెటును అణచివేసేది?

* * *

తిరుమూరు కృష్ణారెడ్డి—అంటే మననెల్లూరు ఎం. ఎల్. ఏ. కి వాకింగ్‌స్టిక్, ఎలెక్షన్ ఖర్చులకు నైవేద్యం సమర్పించుకొన్నదాత—సీటిహాలుపాలు విషయంలో, వకాలత్ తీసుకోకపోయినా రాఘవయ్యగారుసహాయం చేస్తున్నారని పోట్లహాడిలో అనుకొంటున్నారటనే.

* * *

ఆంధ్రపత్రిక డిక్టేటర్ వి. వి. కృష్ణయ్యగారికి పెద్ద ఉద్యోగమో, మునిసిపల్ చేర్మన్‌పదవో వస్తుందని శేషాద్రిఅయ్యంగారే అన్నారటనే.

* * *

ఒకరెడ్డివిద్యార్థిని కాలేజిప్రిన్సిపాలు, నమ్మేల నాయకుడన్న కారణంగా బి. యె. లో చేర్చుకోకపోగా, రాఘవయ్యగారు ప్రిన్సిపాలుకు పెదవరపు (అధికారమత్తతగదా) కాబట్టివ్రాయగా, రేపుకురెండు రేళ్ల జవాబుతో దుడుకుతనానికి మందుపెట్టినారటనే.

అన్ని రాజకీయపక్షవిద్యార్థులు కాలేజిలోవుండగా యూనియన్-విద్యార్థికే చేరాలిమానం గుత్తగని అనడం రాఘవయ్యగారి పొరపాటని నర్సింహానందంగారి వాదమటనే.

ఎల్లనైతే ఏం? మననాయకుని పుణ్యాన ఒక విద్యార్థికి సీటుపోయింది నష్టానంలో.

Naya Sansar

6-7-46నుండి నెల్లూరు వినాయకలో

న యా సం సా ర్



చాలా రోజులయిందిగదూ మీరు చల్లని సంగీత బోలికలనూగి,

రాండీ — అదృష్టవశాత్తు అవకాశం దొరికింది.

సాలుచందా 5—0—0
అర్ధసంవత్సరానికి 2—12—0

జమీన్ రైతు

5—7—46 :: శుక్రవారం.

దక్షిణాఫ్రికా సత్యాగ్రహము శ్వేతజాతుల దౌర్జన్యము

మానవజాతుల సర్వతోముఖ వికాసానికి, మానవస్వేచ్ఛకు, మానవ సుఖశాంతులకు పోయిన ఘోరసంగ్రామం నెరపబడినట్లు చాటబడినది. అట్లాంటిక్ ఛార్టరు యీ ఆదర్శముల క్రోడీకరించింది. బానిసజాతులు రానున్న స్వాతంత్ర్యములకు ఉన్నత త్యాగములుగావించినవి, పరాసు విప్లవానంతరము యింతదట్టముగా సర్వమానవ సౌభ్రాతృత్వ భావంతో వాతావరణము అలముకొనిపోయి వుండలేదు. కాని, విజయమండలిలో ఒకరైన దక్షిణాఫ్రికా యీచైతన్య యుగంలో గూడ నల్లజాతులకు, ముఖ్యంగా భారతీయులకు పౌరహక్కులు లేకుండాజేసి, వారలున్నచోటులందు నివసించరాదని ఆజ్ఞాపించుటవలన విషురసత్యం నగ్ననృత్యం చేస్తున్నదన్నమాట.

ఆశలంగోలిపి యుద్ధంలో సహాయం చేయించుకొనిన బ్రిటిషుసామ్రాజ్యం ఆఫ్రికా ఆంతరంగిక విషయాంలో జోక్యం కల్పించుకొనరాదని అనుట పాతకాలంవుపాటే. స్వజాతి శ్రేష్ఠతకొరకు హింసలనెరపిన హిట్లరు చర్యవంటి స్మట్సు చేసినవి యీచర్యల విరోధించలేకపోయిన కాంతి స్థిరస్థాయి కాజాలదు. పూర్వం నానారాజ్యసమితి యిట్టి ఔదాసీన్యమును దుర్బలత్వాన్ని ప్రదర్శించుటవల్లనే కూలిపోయి మొన్నటి యుద్ధాన్ని పుట్టించింది. దాని గుణపాఠమునేర్చుకొని, నేటి సంయుక్త రాజ్యమండలిని బలయుతముగా చేసితిమని గర్వించి, సంస్థకు కోరల కల్పించినామని చాటిన స్మట్సునేనానే యీ అనాగరకబిల్లును ప్రవేశపెట్టుట లోకవంచన అనవలసివున్నది.

సంయుక్త రాజ్యమండలి సెప్టెంబరులో యీ సమస్యను చర్చించమన్నది. అంతవరకైన ఆఫ్రికా ప్రభుత్వం యీ శాసనాన్ని అమలులోనికి బెట్టకుండావుంచిన సభ్యతగా వుండివుండేది.

ఇక యీ పరిస్థితులలో ఆత్మగౌరవంగలిగిన దక్షిణాఫ్రికా భారతీయులు, ఏకైక శరణోపాయమైన సత్యాగ్రహమునకు కడంగక తప్పినదికాదు. ప్రభుత్వమునకుముందు తెల్లవారే పరిపాలనను తమ హస్తగతం చేసుకొని దౌర్జన్యానికి కడంగుట నేటి యుగధర్మానికి విరుద్ధము. దౌష్ట్యము సత్యాగ్రహాగ్నికి నేయివంటిదేకాని, లోకనీతి యేమంటగలనీనట్లు?

సీగ్రోలవింకా వెలిబెట్టివుంచి, మూకశాసనం (లించ్‌లా)వల్ల వీధులలో సీగ్రోల వధించను అలవాటుపడిన అమెరికా ఆఫ్రికాను వేలెత్తి చూపలేకున్నది. దుర్బలమైన ఇంగ్లండు తన వలసరాజ్యాన్ని మందలించలేకున్నది. భారతదేశం గావించిన ప్రతిక్రియలు ఆఫ్రికాపై యుగపరిణామమును చూపుచున్నవి. అయితేనేం సత్యాగ్రహ లక్ష్యాన్ని యిప్పటికే దెబ్బగొట్టజాలరు. పోలీసుపిస్తోళ్లు మృతులైన కానుకయిచ్చిన రక్తంలో సత్యాగ్రహ బలం దైవబలాన్ని ప్రసాదించగలదు. సత్యయుద్ధము జయించితీరగలదు.

భారతీయులు సత్యాగ్రహమువల్ల సానుభూతిని చూపుటేగాక, ధనసహాయంజేసి ఉద్యమాన్ని వర్ధిల్లచేయవలసి వున్నది.

రంగాగారి రాయలసీమ పర్యటన

ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు ఆచార్య రంగాగారు రాయలసీమలో 26 తేది నుండి 30 తేది వరకు పర్యటన జేశారు.

స్టేషన్లలో విన్నపాలు.

26 తేది కంభం స్టేషనులో స్థానిక విద్యార్థికాంగ్రెస్‌వారు రంగాగారిని కలుసుకుని, రాజకీయాలలో పాల్గొంటున్నారనేమిషతో కంభంహెడ్మాష్టరు విద్యార్థులను తీర్చుకోవడంలేదని తెలిపిరి. రంగాగారు ఈ విషయం విద్యాశాఖాధికార్లకు తెలియజేస్తామని, కాకపోతే ముందుగా హెడ్మాష్టరుకు, రాష్ట్రీ విద్యార్థికాంగ్రెస్‌కు తెలిపి సమ్మె ప్రారంభించమని సలహాయిచ్చిరి.

నంద్యాలలో విద్యార్థికాంగ్రెస్, రైతుకాంగ్రెస్ వారు కలుసుకుని నంద్యాలలో బ్లాక్‌మార్కెట్ విపరీతంగా జరుగుచున్నదని, పల్లెలకు గుడ్డ, కిరోసిన్, చక్కెర లభ్యంకావడంలేదని చెప్పిరి. బ్లాక్ మార్కెటును సత్యాగ్రహంద్వారా ఎదుర్కొమనిరి. పల్లెలకు అన్ని కంట్రోల్‌వస్తువులు సరిగా అందేటట్లు అధికార్లతోమాట్లాడి చేస్తామని చెప్పారు.

అనంతపూరుకుపోతూ గుంతకల్‌లో పండిత హృదయనాథకుంజ్రూను కలుసుకుని క్షామపరిస్థితులను చర్చించారు.

అనంతపురంలో విద్యార్థికాంగ్రెస్ సేవకులసమావేశంలో మాట్లాడారు. జిల్లాకలెక్టరులో జిల్లా క్షామపరిస్థితి, దానినివారణ విషయమై తగుసలహాల నిచ్చారు.

మాచూరు, చెన్నకోటపల్లె, పెనుకొండ, తిమ్మాపురం, సిద్ధగిరి మొదలగు గ్రామాలు, మైసూరు స్టేట్‌లోని సంగుదాగ్రామాన్నిచూచి, ఆప్రాంతాలలో మందుకైనా బియ్యం కానరావడంలేదని, పశువులపరిస్థితి దుర్భరంగావుందని తెలుసుకున్నారు.

కళ్యాణదుర్గంలో రైతులకు, కూలీలకు తగినపనిలేదు. చెరువుల మరమ్మతులేదు. బావులకు ప్రభుత్వమిచ్చే గ్రాంటుచాలదు. గ్రామ, ఫిర్కా ఆహారసంఘాల్లో ప్రజాసేవకులనుబెట్టి ఆహారపంపిణీ సక్రమంగా జరిగేవిధం చూడాలని రైతులుచెప్పారు. బావులకిచ్చేగ్రాంటు పొందేదానికి అధికార్లకు నగానికిపైగా లంచంగా యిస్తేనేగాని వీలుండడంలేదని విన్నవించిరి. రంగాగారు యీపరిస్థితినంతా ప్రభుత్వానికి సమగ్రమైన నివేదికను సమర్పిస్తామని చెప్పిరి. పురవకొండలో బ్రహ్మాండమైనసభలో ఉపన్యసించిరి.

బళ్ళారి జిల్లాలో.

చెవిసహళ్ళిగ్రామాన్నిచూచుకుని బళ్ళారికిపోతూ దారిలో రోడ్డుపనిచేస్తుండిన కూలీ దినానికి 0—2—9 కూలీ పొందుచున్నట్లు, ప్రభుత్వమిచ్చే అర్థరేషన్నైనా కొనేదానికి కూలీచాలడంలేదని తెలుసుకున్నారు.

స్వాతంత్ర్య సమరానికి సిద్ధంకండి:

బళ్ళారిలో కాంగ్రెస్ సేవకులసభలో ప్రసంగిస్తూ, మరొక స్వాతంత్ర్యసమరం దాపులోవచ్చేట్లున్నదని, అందరు దానికి సన్నద్ధులౌతూ భారతజాతీయ కాంగ్రెసుపిలుపివ్వగానే సమరంలో దూకాలని హెచ్చరించారు. విద్యార్థికాంగ్రెస్ వర్కర్లసభలో విద్యార్థికాంగ్రెస్ నిర్మాణావశ్యకతనుగూర్చి విపులంగా చెప్పారు.

తరువాత బొమ్మనహళ్ళి, నాగిరెడ్డిపల్లె, సోమసముద్ర గ్రామాలకుపోయి అచ్చటయిచ్చే రేషన్ ఏవిధంగా సకాలానికి అందకుండావుండేది, గంజినీళ్లతో ఎన్నోకుటుంబాలు తమప్రాణాల్ని నిలబెట్టుకుంటుండేది చూచారు.

రాయలసీమ కార్యక్రమం ముగించుకొని అనంతపురంలో 29 తేది ఓకేరంలో విద్యార్థికాంగ్రెస్ సేవకులసభలో యీక్షామపరిస్థితిలో విద్యార్థులు నెరవేర్చవలసిన బాధ్యతలనుగూర్చి ఉపన్యసించిరి.

రంగాగారి రాయలసీమ పర్యటనలో స్వామిప్రేమానంద (మాజీవల్లభరావు), ఎ. ఎస్. ఆర్. కృష్ణ (ఆంధ్రరాష్ట్రీ విద్యార్థికాంగ్రెస్ ప్రధానకార్యదర్శి), సేకూరు సుబ్రహ్మణ్యం మొదలగు ప్రముఖులంతా పాల్గొన్నారు. —ఒకవిలేఖరి.

నెల్లూరు ముచ్చట్లు

ఉదయగిరి లంచాలు—కలెక్టరు విచారణ.

ఉదయగిరితాలూకాలో లంచాలనుగూర్చి చాలా రోజులుగా వార్తలు వస్తున్నవి. జిల్లాకలెక్టరుగారు యీనెల 8 తేది ఉదయగిరిక్యాంపు వేస్తున్నారు. లంచాలిచ్చినవారు వారివద్దకువెళ్లి చెప్పుకోవలెను. లంచాలిచ్చినవారిమీద యేలాటిచర్య తీసుకొనబడదు అని కలెక్టరుగారు హామీయిస్తున్నారు. కావునలంచాలిచ్చినవారు భయపడనవసరంలేదు. ప్రజలెల్లరు సహాయపడి లంచాలనిర్మూలనకు తోడ్పడవలసినదిగా కోరుచున్నాము.

ఉచితహిందీ.

స్టోనుహవుస్‌పేట మునిసిపల్‌పార్కులో ప్రతిదినం ఉ॥ 6 నుండి 7 వరకు హిందీప్రచారకులు నరసింహంగారు ఉచితంగా హిందీని గరపుతారు. ఇకనన్నా రాష్ట్రభాషను అందరూ అభ్యసించండయ్యా.

అవి - ఇవి

విద్యార్థి కె. వి. రమణారెడ్డి విషయంలో రామయ్యగారి ప్రవేశం అనవసరమేకావచ్చు. కాని అంతకుముందుగూడ ప్రిన్సిపాల్‌గారుచూపిన సౌజన్యత ఏదీ? పాపం! ఆ విద్యార్థికి సీటు ఎక్కడ లభిస్తుందో!

* * *

వెంకటగిరి ఎస్టేటువారు 40 గ్రామాలమీదబెట్టిన కంపల్‌శేసులు 4 తేదినుండి విచారణజరుగుతున్నవి.

* * *

సింగరాయకొండ పట్టాల బ్లాక్‌మార్కెటింగు కేసు ఏమైంది పెదమాళ్యనాయుడుగారూ?

* * *

జిల్లా ఎన్నికోర్కెగ్గి రామకృష్ణారెడ్డిగారికి:—ఎన్నికల విషయంలో చాలాఆపవాదాలు వస్తున్నవి. పెనకరంగాగారిని నెల్లూరుజిల్లాలో కాలుబెట్టరాదని కాసింది. మొన్నటి శాసనసభ మెన్నికలో కాంగ్రెసు మీద తిరుగుబాటుచేయించి జిల్లాను అప్రతిష్ఠపాలు జేసిన బొమ్మా శేషురెడ్డిగారిసలహా, వారిసాహచర్యము, వారి సారధ్యాన్ని స్వీకరిస్తున్నారు. చివర ఫలితము ముందుగానే వూహిస్తే బాగుంటుందని మా సలహా.

* * *

శాసనసభాసభ్యులు 8 గురినిపిలిచి ఏకముఖంగా పనిజేసేట్లుచేయడం రాష్ట్రీ వర్కింగ్‌కమిటీ సభ్యులైన రామకృష్ణారెడ్డిగారి ధర్మం. ప్రయత్నిస్తారా?

* * *

తక్కిన శాసనసభ్యులు వారివారి నియోజకవర్గంలో సంచరించమని హెచ్చరిస్తున్నాము.

* * *

సైదాపురం సబ్‌యిన్‌స్పెక్టరుగారి గుఱ్ఱపు బుటు ధర్మాన్నేరగకుండా వసగిస్తున్నది. జాగ్రత్త!

* * *

పొదలకూరు అంగళ్లలో గుడ్డలున్నవి. వాటి పరిగిలే అమ్మా! అధీనంలకు కావాల. వారికిపోను మిగిలితే అదీ వారు అనుమతియిస్తే, అసలు గుడ్డలు వచ్చినాక్కెత్తే నరేసంకే. చీకటిలంచినవారికి, వారు కోరునంత మీదుకీనుకోనాలికి ఒప్పుకుంటే అప్పును

గాంధీజీ గండం గడచింది

అమాత్య రాయబారచర్య అనంతరం గాంధీగారు ఢిల్లీనుండి బొంబాయిమీదుగా స్పెషల్ ట్రెయినులో పూనా వస్తుండగా. 29 తేది రాత్రి 2.30 గం.కు పూనాకు 68 మైళ్ల దూరంలో కార్జాట్ నెరాల్ స్టేషనుల మధ్యన రైలు పట్టాలమీద ఎవరో రాతిబండల నడ్డము దొర్లించారు. డ్రైవరు బుద్ధికుశలతవల్ల ప్రమాదము తొలగిపోయింది. విషయం పోలీసు దర్యాప్తులో నున్నది.

ఈ విషయమై గాంధీగారు 30 తేది ప్రార్థనవుడు 'నేను కలలోనైనా యెవ్వరికి కీడు తలచనే, నాపై యీ కార్యద్యమెందుకు? నాకిగండం 7 వది. ప్రజలసేవకొరకు నన్ను సర్వేశ్వరుడు 125 సం జీవింప చేయగలడని' పలికెను.

గాని రైతకురాము అనిచెప్పుతున్నవనీ, అధికార్లంతా ఆమాటలకు ఆనందపరవశులై తలలూగులాడిస్తున్నారనీ, శీతారామాంజనేయ అంట్ కో వారి మైకాస్టాప్ అంటున్నది.

* * *

పోలీసువారు గ్రామాల్లో నిష్పాక్షికంగా వుండవలసిన న్యాయదేవతంసాగదు. పొదలకూరురకం ఆ విధంగావున్నట్లు వినిపించడంలేదు. అయినా కొంచ రపడకుండా బాగావిచారించి చెపుతాను. ఏదిఏమైనా న్యాయంగా, నిష్పాక్షికంగా, గ్రామపార్టీల్లో తలదూర్చకుండా, రౌడీజాన్ని ప్రోత్సహించకుండా, వుండటం మంచిదని హెచ్చరించడం తప్పుకాదుగదా!

* * *

హరిజనహాస్టలుసహాయార్థం 29 తేది "ఆపోహ" ప్రదర్శించారు రిటిల్ థియేట్రికల్సువారు. రు 2700 వరకు టిక్కెట్లమ్మినారు. రు 1400 లు చేతికొచ్చింది. కొద్దిగూడా వస్తుందిలేండి.

మన టి. వి. రమణ హాస్యాలకంటే హెచ్చు హాస్యరసాన్ని స్రావించారు యీదినం. యితని హాస్యం కృష్ణా - మధురమువలెనె తెచ్చుకోలుగా, లిమిటెడ్‌గా వుండదు. ధారాళంగా, స్వభావంగా, తటజోత్పన్నంగా వుంటుంది. 'కెల్లంకొండ' అనుకరణ కడుపుబ్బ నవ్వించింది.

శ్రీదేవి అంద చందాలతో, నవ్య వస్త్రాలంకరణలతో, తళుక్కువుండింది.

కస్తూరి: పేరులోనేగాదు, పరిమళంలో, గుణంలో గూడా సార్థకపరచింది. భావము, భాష అన్నిటా స్వభావంగావుండి మహా ఆకర్షించింది. పాటగూడా అతిమధురంగాకుండా తియ్యగావుంది.

విశ్వనాథరెడ్డి ప్రభృతులు ప్రతిభావంతంగానే నటించి పేరుదెచ్చారు.

* * *

రాపూరు టపాలన్ కంట్రాక్టరును 1 తేదిన మొట్ట రాచిప్పలకు ప్రసిద్ధమైన సైదాపురంగోవుండే S. I. గారు అరెస్టుచేశారు. కేసు పెండింగులోవుండి కాబట్టి వ్యాఖ్యచేయుటానికిలేదు. కాని డి. యస్. పి. ఒకమాటు సైదాపురాన్ని దర్శించమనిమాత్రం కోరుతాము.

* * *

సైదాపురంలో బెస్టు అంట్ కో ప్రతినిధికి దీక్షితులునిచ్చినయిచ్చివున్న దేమోకాస్తకమక్కొంది. మర్యాద యిచ్చిపుచ్చుకోనేరిగాని అంగట్లో కొనుక్కొనేది కాదుగదా!

* * *

చిన్నబజారు గుడ్డలవ్యాపారి అమరా శేషయ్య మూడు వాయిల్‌చాపు అంగిడిలో పెట్టుకుని అమ్మటకు నిరాకరించినందుకు, స్టాక్‌బోర్డు వేయకుండా వున్నందుకు 6-6-46 తేది యూ. పెట్లారామరెడ్డి సాక్ష్యంతో టి. సి. ఓ. కు కంప్లైయింట్ జేశారే దానిసంగతి ఏమైంది?

* * *

14-7-46 ఆదివారము, నెల్లూరుజిల్లాలోని గ్రామదేవత పారిశ్రామిక కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశము బుచ్చిపాలెంలో జరుగుతుందని జిల్లా కార్యదర్శి ప్రకటన.

For Quality & Durable Goods
VISIT ELEGANT STORES
NELLORE.

విద్యార్థి సమస్యలు ★ ★ ★

— ఒక విద్యార్థి —

క్రొత్తగా ఆంధ్రదేశంలో అన్నిప్రాంతాల్లో కాలేజీలు, హైస్కూళ్లు అన్నీ తెరిచారు. విద్యార్థులు తిప్పలు తిప్పలుగా కాలేజీలకు, హైస్కూళ్లకు వివిధప్రాంతాలనుండి వస్తున్నారు. ఏకాలేజీకో చూచినా సందులేనేలేదు. కాంగ్రెస్ విద్యాశాఖామంత్రి అవినాశిలింగం శెట్టియార్‌గారు కాలేజీల్లో చోటులేదనేమాట లేదన్నారు యీసంవత్సరం. ఆయనప్రకటనలు విద్యార్థులకు, తమబిడ్డలను చదివించాలనుకున్న తలిదండ్రులకుమాత్రం ఎక్కువ సంతోషాన్నిగలిగించినవి కానీ ఆప్రకటన కాలేజీ హైస్కూళ్ల అధికార్లకు లెక్కలేకుండావుంది. ఎక్కువ రిజల్ట్సు రావాలని స్వకీర్తి ప్రీతితో సంకుచిత హృదయులైన హెడ్‌మాస్టర్లు యితర స్కూళ్లనుండి వచ్చిన విద్యార్థులను చేర్చుకోడమేలేదు. సాధారణంగా విద్యార్థులు స్కూల్‌ఫైనల్లో తప్పిపొయ్యేది మొట్టమొదటగాదు అన్నిసబ్జక్టులలో రెండోఒకమార్కుతగ్గినా రేమురా అంటూ అంతా మొదలెత్తుకోవాల్సిందే. అంతేకాని యింతమాత్రంతో రెండోసంవత్సరంచదివే స్కూల్‌ఫైనల్ విద్యార్థులను చేర్చుకోకుండా వుండడం ఆ స్కూలు, ఆహెడ్‌మాస్టర్ పదవుప్రతిష్టలకే లోటౌతుంది.

* * *

యింకోవిశేషం: యీసంవత్సరం క్రొత్తగ ప్రతిమూలనుండి వినవస్తూవుంది. రాజకీయాల్లో పాల్గొంటున్నావు. నిన్ను నాకాలేజీలో, హైస్కూల్లో చేర్చుకోము. యింకోకాలేజికో, హైస్కూలుకో పయనేయండని ప్రిన్సిపాల్లు, హెడ్‌మాస్టర్లు చెప్తున్నారు. దీనివల్ల అసలు సంవత్సరంపొడుగునా చదువుకొయ్యేవాళ్ళే కారంగావుంటే, సీటుకొరకు పదిరోజులపాటు వ్యవధిలేకుండాతిరిగి ఒకటరమ్‌జీతం ముందుగానే ఖర్చుపెట్టుకోవలసిన పరిస్థితి ఏర్పరస్తున్నారు కాలేజి అధికారులు.

ఒకసంగతి: పరాయి ప్రభుత్వంక్రింద కటికదారిద్ర్యంలో అలమటించిపోతున్న మన దేశంలాంటి బానిసదేశాల్లో రాజకీయాలు కానిదేమిటి? బానిసత్వాన్ని బాపను ప్రయత్నించడం ప్రతి బానిస విద్యుక్తధర్మం. యిది బానిసదేశాల్లోవుండే ప్రతిఒక్క విద్యార్థికి పుట్టుపాలతోగూడా వచ్చేదే. క్రొత్తగా నేర్పనవసరంలేదు. ఆందరు భారత జాతీయనాయకులు, ఇదివరకు దీనిని గుర్తించి ఎన్నోసార్లు ప్రకటనచేశారు. భారతవిద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనకుండా వుండజాలరు. అట్లా ఎవరైనావుంటే వారు బానిసత్వం ఆస్తేయింకా దేశంలో వుండాలనే వాళ్లగానే వుండాలని ఆంధ్రరాష్ట్రపతి ఆచార్యరంగా మునుపు బెంగుళూరు విద్యార్థులసభలో ప్రసంగిస్తూ అన్నారు. అలాంటప్పుడు రాజకీయాలలో పాల్గొంటున్నారనే మిషతో చేర్చుకోకుండావుండటం ఏమంత సబబుగా కన్పించదు. అసలు కాలేజీఅధికార్లు రాజకీయాలు భారతవిద్యార్థుల విద్యుక్తధర్మమని గుర్తించి ప్రోత్సాహం గూడా యివ్వాల్సినదినాళ్ళివి. ఈనాటికి విద్యాలయాలన్నీ జాతీయమై పోయివుండవలసినవి. విద్యార్థులలోస్వాతంత్ర్యదీక్షను నాటవలసినకర్తవ్యం ఆచార్యులది. దానికి విరుద్ధంగా అధ్యాపకులే పిరికిపందలవలె ప్రవర్తించడం దేశ దౌర్భాగ్యం.

* * *

యింకొకటి: చాలాకాలాన్నుంచి, ప్రతిసంవత్సరము ఆందోళనజరుపుతూవుండేది.

హైస్కూళ్లల్లో హెడ్‌మాస్టర్లు పేరుప్రతిష్టలకుగాను, సంవత్సరంపొడుగునా చదివి ఆరునెలల పరీక్షవ్రాశ్నేసరికి కొంతమంది విద్యార్థులను పబ్లిక్‌పరీక్షలకు పంపకుండా వుండడం జరుగుతున్నది. దీనివల్ల ఏమైనా నూటికి ఎక్కువమంది పరీక్షపోతున్నారా అంటే అదీలేదు. యీసంవత్సరం అన్నిహైస్కూళ్లకు, ముఖ్యంగా మనజిల్లాలోని హైస్కూళ్లలో 'రిటెన్షన్లు' పెట్టిన స్కూళ్ళకంటే Percentage of Passes లో యితరస్కూళ్లు తీసిపోలేదు. దీనివల్ల తేలేదేమిటి? రిటెన్షన్లంతా హెడ్‌మాస్టర్ల తమఆత్మగౌరవాన్ని కప్పెట్టుకోనుట కేర్పరచుకున్న ఒకసహాయకారని తేలడంలేదా!

యిది కాలేజీల్లో తెలియకుండానే ఘోరమైన అన్యాయం జరుగుతున్నది. యింటర్‌లో మొదటి సంవత్సరమంతా అయిపోయిన తరువాత 40, 50 మందికి తక్కువకాకుండా తీసివేయడం, రెండోసంవత్సరం ఆరునెలల్లో అరవైమందికి తక్కువలేకుండా తీసివేయడం జరుగుతున్నది. అంటే రెండుసంవత్సరాలలో మొత్తం 400 మందివుంటే సుమారు 100 మందిని తీసివేస్తున్నారన్నమాట. అంటే మరలా చదువుకొరకు లెక్కలేనంత అదనంగా ఖర్చుపెట్టాల్సొస్తున్నది. యిదిమరీ అన్యాయం. ఆఖరకు జూనియర్‌లోనైనా రిటెన్షన్లు లేకుండాజేయడం న్యాయం.

యిలా యింతమందిని తీసివేసినా వచ్చే రిజల్ట్సు ఏమో మూడోవంతుకు ఎక్కువ గావడంలేదు.

* * *

ప్రతి సంవత్సరం డిసంబరు నెలలో యీ "వడపోత విధాన" వ్యతిరేక పుర్యమం లేవదీస్తే జయప్రదం కావడంలేదు. అందుకని రాష్ట్రవిద్యార్థి కాంగ్రెస్ యిప్పటినుండి ప్రయత్నిస్తూ, పై అధికారులవద్దకు రాయబారంవెళ్లి యీ మహామ్మారిని మొదటనుండే ఎదుర్కొంటే ఆఖరకు జయంపొందగలం. విద్యార్థి కాంగ్రెస్ యీసంవత్సరం దీనిని ముఖ్యమైన "పుద్దేశంగా" తీసుకొని ఆచరించుద్వారా విద్యార్థిలోకానికి లాభంచేకూర్చుతుందని ఆశిస్తున్నా.

భూమి అమరకవిధానం, ప్రభుత్వ పరిశీలన.

భూమి శిస్తువిధానంలో మార్పులు చేయాలంటే రైత్వారీ ప్రాంతాలలో ముందు కౌలు సమస్యను అమూలాగ్రంగా తెలుసుకోవాలని, ఇది జిల్లాకు ఒకవిధంగా వుంటుందిగాబట్టి రైత్వారీ ప్రాంతాలన్నిటిలోను రైతుకు భూమికివున్న సంబంధం, కౌలుకిచ్చినఎడల ఆపరిస్థితి ఏమిటి, కౌళ్లు ఎలావున్నాయి, కౌలుదార్ల సమస్యలేమిటి యీవివరాలన్నీ పరిశీలించి ప్రభుత్వానికి నివేదించేందుకు వ్యవసాయశాఖ డైరెక్టరుగావున్న శ్రీ ఎం. రామచంద్రరావుగారిని నియమించినట్లుగా రివిన్యూమంత్రి కరంతుగారు చెప్పారు.

గూడూరు మునసబుకోర్టును గూడూరుకే మార్చవలెను.

గూడూరు మున్సబ్‌కోర్టు నెల్లూరులో ఉండడంవల్ల, గూడూరు, రాపూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట తాలూకావాసులకు అనవసరమైన ఇబ్బందికి కారణమైనది. 1873 సంవత్సరమునాటికే, గూడూరులో జిల్లా మున్సబ్‌కోర్టు ఉండియుండినది. కొన్ని సంవత్సరములపిదప గూడూరులో ఈకోర్టు ఎత్తివేయబడి నెల్లూరులో పెట్టబడినది. 1331 వ సంవత్సరమునుండి నెల్లూరులోని "గూడూరు మున్సబుకోర్టు" కనివేయబడి దానిస్థానే నెల్లూరు అడిషనల్ మున్సబుకోర్టు పెట్టబడినది.

గూడూరు ఈనాడు ఇంతప్రధానమైన పట్టణమైయుండికూడ మున్సబుకోర్టు అచ్చట లేకుండటం హాస్యాస్పదంగానున్నది. గూడూరులో మున్సబ్‌కోర్టును పెట్టవలసిన అవశ్యకతనుగూర్చి 93 వ సెప్టెను ప్రభుత్వమువారికి నివేదిక పంపియుంటిని. ఈవిషయమై ప్రస్తుత ప్రజాప్రభుత్వమునకుగూడా నివేదించుట మన కర్తవ్యము. ఈనెల 7 వ తేదీ న్యాయశాఖామంత్రి భాష్యంగారికి నివేదిక నిచ్చుచున్నాను. అందరున్ను దీనికొఱకై ఆందోళన జేయవలసినదిగా కోరుచున్నాను.

పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి,
ఆర్థికశాస్త్ర ప్రధానోపన్యాసకుడు, వి.ఆర్. కాలేజి

పేద బాలబాలికలకు విద్య.

★

ప్రస్తుతం కొన్ని తరగతులవారికిమాత్రం పాఠశాలలలోను, కళాశాలలలోను జీతంలేకుండ విద్య గరపుచున్నారు. కాని అన్నితరగతుల పేద బాలబాలికలకు యీసౌకర్యమును వెంటనే కలుగజేయవలసినదిగా విద్యాశాఖామంత్రికి మనవి.

కొప్పుల సత్యనారాయణ.

విటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్తప్రదరములు, బుతుశూల, బుతుబద్ధము, నడుమునొప్పి, నిద్రలేకుండుట బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి బానిక్కుగా పనిచేయును.

వెల సీసా రు 2—8—0.

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్
ట్రింకురోడ్డు-నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి, మైలాపూరు మదరాసు.

కుంభకోణము బ్రాంచి : 7, సారంగపాణికోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి : 15, పుగళయవిళ్లవీధి, తెప్పకుళం. P. O.

అన్ని మందులషాపులలోను దొరకును.

ఇన్ఫార్మల్ రేషను ఫారాలు - రిజిష్టర్లు.

ఫారం VII	(7)	రీటెయిల్ రేషన్ ఇండెంట్ ఫారాలు 100-కి	రు 1— 4—0
ఫారం IV	(4)	రీటెయిల్ రేషన్‌కార్డు హోల్డర్సు 40 పేజీల పుస్తకం	0— 8—0
ఫారం V	(5)	రీటెయిల్ రేషన్‌సేల్సు రిజిష్టరు 100 పేజీల పుస్తకం	0—14—0
ఫారం IX	(9)	రీటెయిల్ రేషన్‌స్టాకు రిజిష్టరు 48 పేజీల పుస్తకం	0— 8—0
		దంపుడుకు పర్మిషన్ ఫారాలు 100-కి	0— 6—0

దొరకుచోటు:— వి. వి. నాయుడు & సన్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు.

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును, శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుదు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.

బయోటోనా ←



మీ బిడ్డల ఆరోగ్యము, బలము నభివృద్ధిచేయుటకు యిది మంచి టానిక్. మంచి బలువరుస యేర్పడి బిడ్డలు చురుకుగానుందురు.

రాయ్ & కో., బొంబాయి 2.

ROY & CO BOMBAY 2

పల్లెటూళ్లు

రేషన్ - వడ్లు

ముఖ్యంగా పల్లెల్లో బియ్యంతోపాటు వడ్లుగూడ రేషనుయిచ్చేట్లు వెంటనే ఏర్పాటు చేయవలెను. వడ్లు యిచ్చినందున పేదవాళ్లు వాటిని తీసుకపోయి స్వయంగా దంచుకొని తింటారు. దానివల్ల వారికి ఆర్థికంగా ఖర్చు తగ్గుటేకాకుండా దంపుడుబియ్యం తినుటవల్ల ఆరోగ్యం చెడకుండవుంటుంది.

బొల్లగూడూరు.

16 తేదీన అగ్నిప్రమాదం సంభవించి దాలయిండ్లు తగులబడినవి. సుమారు 70 వేల రూపాయల నష్టం. కొంతమంది నిరాధారమైపోయినారు. పల్లెల పరిస్థితులు విచారకరమై పోతున్నవి. యిటువంటి సమయమప్పుడు ప్రజలు, ప్రభుత్వం కలిసి సహాయం చేయవలెను. —నరసింహ-గాంధి.

కోట

కోటలో 14 గుర్తింపంగట్లున్నవి. ఇవి 26 గ్రామాలకు సప్లయి యివ్వవలెను. ఇంతవరకు పంపకం అటంకరగావుండింది. ఈసారి గందరగోళం జరుగుతుందనే భయంతో వర్తకులు రెవిన్యూఇన్స్పెక్టరగు బి.వి. సుబ్బయ్యగారితో మొరపెట్టుకోగా, వారు వ్యక్తిగతంగా జవాబుదారి తీసికొని, కోట సేవాసమితివారి సహాకారంతో అన్నిగ్రామాలకు సక్రమంగా పంపకంచేయించారు. ఇలా 4.5 మాసాలు జరిగితే గుడ్డకు పైరెండివచ్చే దారేవుండదు. ఈపద్ధతి ఆదర్శనీయము. —వెంకటేశ్వర్లు.

సైదాపురం

పర్చిన కోటాగుడ్డలో తమకుకావలసినది నిల్వ వుంచుకొని మిగతది పంచిపెట్టారని ఒకవ్యక్తి తెలుపుతున్నారు. సుబ్బారెడ్డి ఆపనిచేయిస్తారా? రావిచప్ప

వెంగంపల్లె

ఆత్మకూరు తా॥ వెంగంపల్లెలో వర్తకుల మిల్లు గుడ్డల బ్లాకుమార్కెటును మునసబు, కరణాలే ప్రోత్సహిస్తున్నారట నిజమేనా? —ఆ. రామన్న.

అల్లూరు.

విద్యార్థికాంగ్రెస్ నూతన ఎన్నికలు జరిగినవి. కె. వి. రమణయ్య, చినాగిషా, గోపాల్‌రెడ్డి, మాలకొండారెడ్డి, వింగారెడ్డి. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి, సహాయకార్యదర్శి, కోశాధికారులుగను, మరి 7 గురు కార్యనిర్వాహకులుగను ఏర్పరచుకున్నారు. —పేరులేని విలేఖరి.

వెంకటగిరి.

కాఫీహోటలు యజమానులు చక్కెరకోసం డిప్టీ తాసిల్‌దార్ టి. సుబ్బరామయ్యవద్దకు రాయబారం పోతే దాలివంత యివ్వలేనని నమ్మేశారు.

—రామకృష్ణయ్య.

• • •

తాలూకా చేనేతకాంగ్రెస్ మహాసభ 29 తేదీ జరిగింది. అధ్యక్షులు టి. రామకృష్ణయ్య. అ. చె కమీషనరు, జిల్లా యారన్ ఆఫీసరు యింకా 7 వేల మంది సభకువచ్చినారు. సక్రమ నూలుపంపక విధానాన్నిగూర్చి ఆలోచించిరి. —ఓ. వి.

జయంపు.

పిల్లిమెడకు గొయ్యిలకట్టినట్లున్నదని గుడిపెల్లో గుసగుసలుగున్నది మిల్లుగుడ్డల పిల్లపంపకం. వారు నమ్మకంలేదు. —ఒకమునిరెడ్డి.

కిద్దారెడ్డిపాళెం

చెన్నూరుమజరా కిద్దారెడ్డిపాళెంలో పల్లెపాడు వాని రెంటాల కృష్ణమ్మగారి ప్రోత్సాహంతో నిర్మాణ కార్యక్రమాని కుపక్రమించారు. అనేకమంది రాట్నమాలపెట్టి వడకుతున్నారు. —కోటిలింగం

రైతుల ధాన్యాలకు బోనసు

రైతాంగానికి రైతుకాంగ్రెస్ హెచ్చరిక.

రైతుపంటకు రైతు అవసరవస్తువులకు ధరలు అనుకూలంగా నిర్ణయించక యున్నాక్షి రైతులను బాధపెట్టినారు. నేటికి మన మంత్రులు వచ్చినారు. వెంటనే ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసు తరఫున యీ పరిస్థితులన్నీ వివరిస్తూ ధాన్యం ధరను 188 పౌనుల బస్తా 1 కి 13-0-0 లుగా నిర్ణయించి ఆహార ధాన్యాలను పండించే రైతులకు పుత్సాహ ప్రోత్సాహం ఇవ్వాలని అప్పుడే అధికాహారోత్పత్తి విధానం జయప్రదం కాగలదని, ఒక మెమోరాండం మే 28 తేదీన మద్రాసు ప్రధానికి సమర్పించాము. ప్రధాన మంత్రి యీ పరిస్థితులను గుర్తించి వెంటనే జూన్ జూలై మాసాలలో ధాన్యం నప్పగించిన రైతులకు బస్తా 1 కి రు 2-0-0 లు బోనసు యిస్తామని ప్రకటించారు. అంటే రైతు కాంగ్రెసు కోరిన రు13-0-0 ధర దాదాపు అంగీకరించారన్నమాట. యిందుకు ఆంధ్రరైతాంగం ప్రకాశంగారికి కృతజ్ఞులు. అలాగే జొన్నలకుగూడ మణుగు రు1-0-0 చొప్పున బోనసు యిస్తావన్నది ప్రభుత్వం. అంటే జొన్నలకు బస్తాకు రు 3-0-8 లదనంగా లభిస్తూవుంది. అంటే బస్తా 22-0-0 లు అవుతుంది. అలాగే యితర రాగి, సజ్జ, మొదలయిన వాటికిగూడ బోనసులుయిస్తాంది.

ఈబోనసు ఎవరిద్వారా రైతులకు ఎలా చేరుతుంది, అనే విషయమైగూడ మద్రాసు ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది, ఆ ప్రకటన ననుసరించి గ్రామాలలోని రైతులు, సమిష్టిగాగాని, వ్యష్టిగాగాని, ఎవరెవరు, ఏరకం ధాన్యం, ఎంతెంత విడుదల చేయదలచినది, ఎన్ని రోజులలోగా తాను అమ్మేది, తను ఫిర్కా సప్లయి ఆఫీసరుకు స్వయంగాగాని వ్రాత మూలకంగాగాని తెలియపర్చాలి. వెంటనే ఆ ఆఫీసరుగాని, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ఏజంటుగాని వచ్చి ధాన్యం తీసుకుని మార్కెటు రేటుననుసరించి డబ్బు చెల్లిస్తారు. ఆ ఏజంటు ప్రతిరైతుకు తాను, ఆ రైతుదగ్గర ఏరకం ధాన్యం, ఎన్నిబస్తాలుకొన్నది "క్ష" ఫారంలో రశీదు యిస్తారు. ధాన్యం విడుదల చేసిన ప్రతిరైతు యీ రశీదుపొంది, ఆ రశీదును ఫిర్కా సప్లయి ఆఫీసరుకు చూపించి ఆయన సంతకంపొందాలి. ఆ రశీదు తీసుకువెళ్లి తహశ్శీలుదారుకు చూపిస్తే, తను స్వయంగాగాని, లేక ఫిర్కా సప్లయి ఆఫీసరు ద్వారాగాని, ప్రభుత్వం యివ్వదలచిన బస్తాకు రు 2-0-0 లు బోనసు యిస్తారు.

రైతులంతా తమవద్దనున్న ధాన్యంలో తమ కుటుంబ పోషణకు, వ్యవసాయ ఖర్చులకు సరిపోను ధాన్యం వుంచుకుని మిగులు ధాన్యాన్ని పై పద్ధతి ననుసరించి, జూలై నెలాఖరులోగా అమ్ముకుని ప్రస్తుత కాంగ్రెస్ మంత్రివర్గం కల్గించిన యీ అవకాశాన్ని వినియోగించుకుని తమ ధాన్యాలకు అదనపు ధరలు రాబట్టుకోవడమేగాక తమ భూములలో ముఖ్యంగా హెచ్చుగా ఆహార ధాన్యాలు పండించి కఱవు నివారణకు ఆహార సమస్యా పరిష్కారానికి తోడ్పడతారని ఆశిస్తున్నాం.

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, అధ్యక్షుడు.
నన్నపనేని వెంకటసుబ్బయ్య, కార్యదర్శి.

చేనేతకాంగ్రెస్ వాలంటీర్లకు నూలు తెగ్గోశారు.

విశాఖజిల్లా బ్రాహ్మణతర్లాలో యమ్. లక్ష్మీనారాయణగారివద్ద శిక్షణపొందుచున్న స్వతంత్ర భారత సేవాదళంలో సుమారు 40 మంది చేనేతకాంగ్రెస్ వాలంటీర్లున్నారు. స్వార్థపరులగు నూలువర్తకులున్ను, యీఫిర్కా నూలుపంపక సంఘసభ్యులున్ను ఏకీభవించి వాలంటీర్ల నాయకుల అడుగులకు, యీయబడుచున్న నూలుకోటాలు అపుచేసినారు. ఈ స్వార్థపరుల దుర్చర్యను శ్రీకాకుళము సెంటరు నూలు పంపక సంఘము, విజయనగరము టెక్స్టైలు కంట్రోలు ఆఫీసరు బలపరుస్తున్నారు. పై సలహా సంఘము కంట్రోలు ఆఫీసరుగారిచే నామినేటు చేయబడినదికాబట్టి, స్థానిక చేనేతసంఘాల ఫిర్యాదులు బుట్టదాఖలా అవుచున్నవి.

ప్రభుత్వమువారు వెంటనే దర్యాప్తుచేసికొని, వాలం

—కొరవ మొదటికాలంలో.

టీర్ల నాయకులకు ఆపుచేయబడిన నూలుకోటాలు యిప్పించి, జీవితనాధారము కలుగజేయుటయేగాక సేవాదళమును ప్రోత్సహింపవలెనని కోరుచున్నాము.

కె. హరికృష్ణచౌదరి.
వ్యవస్థాపకులు, స్వ. భా. సేవాదళం.

మూలవ్యాధి
మూలవ్యాధులు, భగందరాలు, బాధలు ఎంతకాలాన్నుంచివున్నా, ఏ పరిస్థితులలో నున్నా, ఆపరేషనులేకనే త్వరలో నెమ్మది చేయబడును.
డాక్టర్ : ధనంజయనాయుడు.
శిబరంవారివీధి - నెల్లూరు.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణి డిపో.
మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)
పక్షవాతం, క్షుద్రవాతం, చచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించి నదీ ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7-0-0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.
కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
188 కాకర్లవారివీధి, నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

Bita Caffin
Stops Fever & Head ache
బీటా - కాఫిన్
అన్ని తలనొప్పులకు, జ్వరానికి
3 బిళ్లల పొట్లం 1 అణా.
Bita Lax
A Sweet Chocolate Vegetable
చాక్ లెట్ భేదిమాత్రలు
2 బిళ్లల పొట్లం 1 అణా.
వాడుకొను విధం పొట్లంలోపల వుండును.
అన్నిచోట్ల దొరకును.

జీవమిత్ర సీసా 1-కి రు. 1—8—0
సన్ననైన ఇంద్రియము గట్టిపర్చి బలము కాంతి వీర్యవృద్ధి సంభోగశక్తి నిచ్చును.
యూ. వి. శాస్త్రి అండ్ కో.
ముప్పవరం, పెదచెరిపోస్టు. (వయా) ఒంగోలు.

అన్నిదంత చికిత్సలకు -
- పండ్లు కట్టుకొనుటకు

ఆంధ్ర దంత వైద్యాలయము,
ట్రంకురోడ్డు, నెల్లూరు.

9000 కేసులు నయమైనవి
టాన్సినాల్
TONSINOL


కత్తి కోతలేనిమందు
40 రోజులకు రు 9. 20 రోజులకు రు 5.
టాన్సినాల్ అన్ని మందులషాపుల్లో అమ్ముతుంది.
టాన్సినాల్ లేబరేటరీ
53, గోవిందప్పనాయకవీధి, జి.టి. మద్రాసు.

ప్రసిద్ధిగాంచిన
నాగపూర్ నారింజ (సంత్రా)
బత్తానారింజ అంట్లు
*
ప్రభుత్వ వ్యవసాయ ప్రదర్శనం (లక్నో) లో రజితపతకము, సర్టిఫికెట్లు పొందినది. గ్వాలియర్ ప్రభుత్వ తోటలశాఖ డైరెక్టర్ శ్రీ. టి. యం. హెంరి (F.L.S; F.R.H.S.) గారి ప్రశంస, జోధ్‌పూర్ సంస్థాన సర్టిఫికెట్లు బడసినది.
ఎన్ని వేల అంట్లు కావలసినా సప్లయిచేసాం.
మా ఇంగ్లీషు లేక హిందీ క్యాటలాగుకై వ్రాయండి.
Address:- B. B. PATEL
Nursery Gardens.
UBALI (P.o)
NAGPUR (C. P.)

ఈశ్వరుని
రత్నపురుష లేహ్యం
ఆంధ్రదేశమునందు మొదటినుండియు ప్రసిద్ధికెక్కినది.
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

మనవి
ఆనందసుధ సమస్త వ్యాధులకు 8 డ్రా॥ సీసా రు 3-0-0.
ఆరోగ్యసుధ సమస్త సెగ సవాయి వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4-0-0.
స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4-0-0.
Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి :: (M. S. M. RY.)

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్సు
ట్రంకురోడ్డు. : : నెల్లూరు.

సుధాచంద్రిక.
"అన్ని రోగములను అమృతముగ తగ్గించును"
అన్ని చోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

రాఘవయ్యగారి జవాబులు

అబద్ధము

28 తేది జమీన్‌రైతులో వెన్నెలకంటి రాఘవయ్యగారికి సైకాగని తకరారువిషయములో మంత్రి గిరివద్ద పనిచేయించుటకు రేగా రామరెడ్డిగారు రు 100 లంచము యిచ్చినారన్నది నిజముకాదు.

సదరు విషయములో పనిచేయుటకు నేను రాఘవయ్యగారికి అంతకుముందు వకాలతు యిచ్చియుంటి తర్వాత కొన్నిరోజులకు రు 100 లు ఫీజు యిచ్చినాను. రాఘవయ్యగారు పార్లమెంటరీ సెక్రటరి ఐన తర్వాత నన్ను పిలిపించి సదరు రు 100 లు నాకు వాపసుయిచ్చినారు. అంతేగాని రేగా రామరెడ్డిగారు లంచమిచ్చినది అబద్ధము.

....కసుపూరు బుజ్జిరెడ్డి.

* * *

రాఘవయ్యగారు సైకేసుకు సంబంధించిన రికార్డు 30-6-46 తేది చూపినారు. బుజ్జిరెడ్డి వకాలతునామా 14—5—46 తేదివున్నది. దానికికొన్నస్టాంపుమీద 15 తేది అని వున్నది. ఫీజు 11 తేదిన జమ ఇచ్చినట్లున్నూ, అఫీజు నూరురూపాయలు 12.6.46 తేది వాపసుయిచ్చినట్లున్నూ రాఘవయ్యగారి లెక్కలవల్ల తెలుస్తుంది. కావున రాఘవయ్యగారుచెప్పేది ఏమిటంటే తాను పార్లమెంటరీ సెక్రటరీ కాకముందు సదరు కేసు వకాలతుఫీజు తీసుకున్నానని, సెక్రటరీ అయినతర్వాత వాపసు యిచ్చివేశానని, తాను శాసనసభ్యుడైనా వకీలుహోదాతో వ్యవహరించానుగాన తప్పులేదని చెప్పినారు.

మా సమాధానము.

బుజ్జిరెడ్డి, రేగా రామరెడ్డి యిద్దరు భాగస్తులేగాన యిందులో ఎవరిచ్చినా ఒకటే. బుజ్జిరెడ్డి చెప్పుటలో ముందు వకాలతుయిచ్చాననీ, తర్వాత కొన్నిరోజులకు ఫీజు యిచ్చాననీ చెప్తురాదు. అది అబద్ధము. వకాలతుయిచ్చినది 14.5.46 తేదీ. ఫీజుయిచ్చినది 11.5.46 తేదిన. కావున ముందు డబ్బుయిచ్చి తర్వాత వకాలత్ యిచ్చినారు.

రాఘవయ్యగారిని ప్రకాశంపంతులు పిలిపించి సెక్రటరీపదవి వాగ్దానంచేసినందీ యీకేసు దాఖలు చేసింది ఒకే సమయంగా కనిపిస్తుంది. చూడండి:- వకాలతు మే 14 తేదీ, దానికివేసినస్టాంపు 15 తేదీవున్నది. కావున 15 తేదీకి తర్వాత యే రెండు మూడు దినాలకో యీపిటీషను దాఖలుచేసివుండవలె. అప్పటికే రాఘవయ్యగారికి సెక్రటరీపదవి వాగ్దానం జరిగింది. 17-5-46 తేది జమీన్‌రైతులో రాఘవయ్యగారి సెక్రటరీపదవికి అభినందనాలుగూడ చెప్పబడినవి. వినండి.

"మిత్రులు వెన్నెలకంటి రాఘవయ్యగారు ఛీఫ్ పార్లమెంటరీ సెక్రటరీగా నియమింపబడ్డందుకు అభినందనాలు. తెలివితేటలు, చురుకుదనం, కార్యదక్షతలో యెవ్వరికీ తీసిపోనివ్యక్తి. కంటంబోయినా మెడైలన్నాదొరికినట్లు మంత్రిత్వంపోయినా కార్యదర్శికత్వమన్నా జిల్లాకు లభ్యమైనందుకు మాకంటె సంతోషించేవారుండరు."

అని వ్రాయబడివున్నది. కావున యింతకుముందే సెక్రటరీవాగ్దానం జరిగినట్లురూఢి. 14 తేది వకాలత్ 15 తేది దానికి అంటించినస్టాంపు. 17 తేది జమీన్‌రైతులో రాఘవయ్య సెక్రటరీపదవికి అభినందనాలు. వీట్నిబట్టి రాఘవయ్యగారికి సెక్రటరీషిప్పు వాగ్దానం జరిగినతర్వాతనే యీపిటీషను దాఖలయినట్లు వూహించదగును.

అదీగాక యీకేసువిషయం రాఘవయ్యగారి వియ్యంకుడైన మంత్రి గిరిగారి పోర్టుఫోలియోగావడం సెక్రటరీహోదా అట్లావుండంది, శాసనసభ్యుడైనాగూడ తాను వకీలుగా డబ్బుతీసుకొని వ్యవహరించడం ఎంతవరకు భావ్యంగావుంటుందో పాఠకులే వూహించవచ్చు.

* * *

విడవలూరు మెర్సి పిటీషనువిషయంగూడా తన లెక్కలుచూపినారు. 11.5.46 తేది రు 400 లు, 14-5.46 తేది రు 250 లు మొత్తం రు 650 లు ఫీజు క్రింద జమవచ్చినట్లు ఆయన లెక్కలవల్ల తెలుస్తుంది అంటే రు 1000 లు గాదని, జమవచ్చింది రు 650 లని అర్థం. వదంతీగూడా వెయ్యిరూపాయలుఫీజు ఏర్పరచుకొన్నారని, ఆరువందలాయనకైయిచ్చారని, కొరవ రావలసివున్నదని యీమాట. ఈ విషయంలో మొత్తందగ్గరగారు తకరారు, కాంగ్రెస్ మంత్రిదగ్గరకు, పార్లమెంటరీ సెక్రటరీ హోదాని వదంతిగావున్న ఒక శాసనసభ్యుడుకోయి తన పలుకుబడిని వినియోగించి మెర్సి పిటీషన్లలో వ్యవహరించడం ధర్మమా అని. అదీ న్యాయమైనకేసులో వుచితంగా చేసివుంటే అదీ సమ్మతించతగినదే మా యభిప్రాయం.

ఈరెండువిషయాలలో మంచి చెడ్డలు మాకంటె పాఠకలోకమే నిర్ణయించగలరు.

ఈ రాఘవయ్య పురాణంతో పాఠకలోకం విసికిపోతున్నది. కొంతకాలం విశ్రాంతి యివ్వమని హరిబుజ్జి కోరుతున్నాం.

నె. జి. 14-వ సహకార మహాసభ
14—7—46 ఇందుపూరులో.

అధ్యక్షులు: రేబాల దశరథరామరెడ్డి M. A. L. L. B. ప్రారంభకులు: వావిలాల గోపాలకృష్ణయ్య జండా ప్రతిష్ఠాపన: యం. యస్. నరసింహారావు. మంత్రులుగూడా ఆహ్వానింపబడియున్నారు. ప్రతి సహకారసంఘము మహాసభకు ఒక ప్రతినిధిని పంపుతూ విరాళాలు పంప ప్రార్థించుచున్నాము.

కార్యక్రమము.

14—7—46 ఉదయం 8 గంటలకు విషయ నిర్ణయసభ. 10 గంటలకు స్వాగతసభ. మధ్యాహ్నం 3 గంటలకు మహాసభ ప్రారంభం. రాత్రి నాయకుల ఉపన్యాసములు, అనంతరం ఆంధ్రదేశంలో ప్రఖ్యాతి వహించిన కృష్ణజిల్లా వైజ్ఞానికదళంవారి బుర్రకథ, తదితర వైజ్ఞానిక ప్రదర్శనములు ఉండును.

ఆహ్వానసంఘం, ఇందుపూరు, అల్లూరుపోస్టు. } నూకలపాటి సుందరరామిరెడ్డి, బిస్వారెడ్డి శంకరయ్య.

ఫిలిప్పీను స్వాతంత్ర్యము - భారత రాజకీయ పక్షములకు పాఠము.

అమెరికా వాగ్దానపాలనము.

ఈ జూలై 4 తేది అమెరికా సంయుక్తరాష్ట్రముల 170.వ స్వాతంత్ర్య వార్షికోత్సవము. ఈనాడు తమ పాలనక్రిందవుండే ఫిలిప్పీనుదీవులకు సంపూర్ణ స్వాతంత్ర్యమిచ్చి అమెరికామాట నిలుపుకొన్నది.

జావా సుమాత్రాలవలెనే యీదీవుల హాండువుల వలసరాజ్యమైయుండి, పోర్చుగల్, అరబ్బులరాకతో వారివశమై, చివరకు స్పెయిను స్వాధీనమైనవి 1898 లో స్పెయినును ఓడించి అమెరికా యీ దీవుల తన పాలనక్రిందకు తీసుకొన్నది. మొదట 1902 లో దేశీయులకు పాలనాధికార మొసంగబడింది. 1916 లో మరికొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టబడినవి. 1935 లో 1946 లో సంపూర్ణ స్వాతంత్ర్య మొసంగబడవలెనని శాసనమూగావింపబడి, అట్లే యిప్పుడు స్వరాజ్య మొసంగబడుతున్నది.

సంకీర్ణత - ఐక్యత

భారతదేశంలో వివిధజాతులకు ఐక్యతలేకుండ చేయబడి, అభిన్నతే స్వాతంత్ర్యానికి నిరోధకంగా చేయబడినది. దేశం ఒకే భూభాగంగావున్నా విభజింపబడవలెనని ఆందోళనరేగింది. వేషభాష మత భేదాలే విభాగానికి ముఖ్యకారణాలుగా చూపబడుతున్నవి.

ఇక ఫిలిప్పీను దీవులలో వున్న భిన్నత్వాన్ని పరికించండి. స్వాతంత్ర్య సంపాదనకు యిది ఏమీ అడ్డుతగులలేదు. ఇచ్చే అమెరికా వీటిని సాకుగా చూపలేదు. స్వరాజ్యానంతరం భిన్నజాతుల ఐక్యత ఏర్పడుతుంది అన్నమాటలోని సత్యం బాగా వెల్లడి అయింది.

పసిఫిక్ మహాసముద్రంలోవున్న యీ దీవుల విస్తీర్ణం 4000 చ. మైళ్లు. అంటే బ్రిటిష దీవులకంటే ఎక్కువ. ఇందు 7000 దీవులున్నవి. వీటిలో 2773 కు మాత్రమే నామకరణం జరిగివున్నది. 462 దీవులు మాత్రమే ఒక చ. మైలుకుపైన వైశాల్యం కలిగివున్నవి. జనాభా 1 కోటి 60 లక్షలు. వీరిలో 20 లక్షలు విదేశీయులలో లక్షకుపైన చైనావారు. ప్రజలలో 43 విలక్షణమైన సమానజాతులు. 87 భిన్నభాషలున్నవి.

దేశం కొండలతో నిండివున్నది. నూటికి 12 పాళ్ల భూమే వ్యవసాయానికి వుపకరించినా, ప్రజలలో నూటికి 80 పాళ్లు వ్యవసాయంమీద ఆధారపడివున్నారు. యుద్ధానికిముందు చక్కెర ఉత్పత్తిలో ప్రపంచంలో దీనికి 5 వ స్థానం.

జపాను ఆక్రమణతో దరిద్రమైపోయిన యీ దేశానికి అమెరికా ఆర్థికంగా మంచి సహాయం చేస్తూ, వ్యాపార లాభం చూపుతున్నది.

ప్రధాని ప్రకాశంపంతులుగారికి:—

ఆర్యవర్యా!

మద్రాసు కాంగ్రెసు ప్రభుత్వము మీద నూ, తమమీదను నెల్లూరుజిల్లా జమీన్‌రైతుసంఘసభ్యులు తదితర జమీన్‌రైతులు సంపూర్ణ సానుభూతి భక్తి విశ్వాసములుగలిగి సంతోషాతిశయముతో వున్నారు. కొంతమంది స్వార్థపరులు యేవోకొన్ని దుష్ప్రచారములు చేయుచున్నట్లు నాకు తెలిసినందున అది యదార్థముకాదని నిరూపించుటకే యీ ప్రకటన చేయుచున్నాను.

తమ విధేయుడు,
గుజ్జంపూడి వెంకటసుబ్బానాయుడు,
నెల్లూరుజిల్లా జమీన్‌రైతుసంఘ సభ్యుడు.
మాజీ నె. జి. జమీన్‌రైతు సంఘ అధ్యక్షుడు.

అఖిలభారత కాంగ్రెస్ సభ
జులై 6, 7 బొంబాయిలో
అతిరహస్యంగా జరుగుతుంది.

బొంబాయిరాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యాన బొంబాయిలో 6, 7 తేదులందు అఖిలభారత కాంగ్రెస్ సంఘ సభ జరుగుతుంది. సమావేశానికి పత్రికా విలేఖరులకుగాని మరెవ్వరికిగాని అవకాశంలేదు. అమాత్యుల ప్రతిపాదనంమీద పూర్తిచర్చ జరుగుతుంది.

బొంబాయి వాతావరణం అనుకూలంగా లేనందున రాజేంద్రబాబు రాలేదు.

ఆరున్నర సంవత్సరాల ఆహర్నిశ శ్రమానంతరం అజాద్‌కు భారంతగ్గించేందుకు యీ సమావేశంలోనే నెహ్రూ అధ్యక్షపదవిని స్వీకరిస్తారు. గాంధిగారు యీ సమావేశానికి వచ్చేది యింకా నిజంలేదు.

పొరపాటు

గత 28—6—46 జమీన్‌రైతు 6 వ పేజి బ్రంకురోడ్డు వ్యవహారం అనే శీర్షిక క్రింద రంగూన్‌శెట్టిగారు యిసుము 10 టన్నుల కోటాలో 8 టన్నుల యినుము మద్రాసులోనే అమ్మినట్లు ప్రకటించబడినది. అది విచారించగా సదరు 10 టన్నులు యింతవరకు డెలవరి తీసుకోలేదని, 1½ టన్నుల మాత్రం డెలవరితీసికొని నెల్లూరుకు తీసుకవచ్చినదని తెలుస్తున్నది. రంగూన్‌శెట్టిగారితో భాగస్తుడు చిన్న వీరాస్వామిశెట్టిగారు చెప్పుటలో సదరు 10 టన్నులలో ఏమాత్రం బ్లాక్‌మార్కెట్టు జరుగదని, సక్రమంగా పంచుతామని చెప్తున్నారు. పాఠకులు యీసవరణను గమనింతురుగాక.

—సంపాదకుడు.

ఆంధ్ర భారత జాతీయసైన్యం

ఆంధ్రకాంగ్రెస్ తీర్మానం ప్రకారం ఆంధ్రదేశంలోని భారత జాతీయసైన్యానికి సంబంధించినవారి మహాసభ యీనెల 17 తేదిన విశాఖజిల్లాలో నేతాజీ పర్సనల్ డాక్టరు లెఫ్టినెంట్ కల్నల్ రాజాగారి అధ్యక్షతన జరుగుతుంది. ఆచార్య రంగాగారు ప్రారంభిస్తారు. వర్తమానము ముందుతెలుపబడును.

భా. జా. సైనికులందరు యిదే ఆహ్వానంగావించి రావలెను. ఆర్థికసహాయత లేనివారు స్థానిక కాంగ్రెస్ వారినిగాని, అభిమానులవద్దనిగాని సహాయత పొందవచ్చును-ప్రయాణఖర్చులకు.

గౌతు లచ్చన్న,
సంయుక్త కార్యదర్శి-ఆంధ్రకాంగ్రెస్.

అఖిలభారత కిసాన్ కాంగ్రెస్ సమావేశం
సేవాగ్రాంలో ఆగస్టు 7 తేదిన
ఆచార్య రంగా అధ్యక్షతన జరుగును.

సర్దార్ వల్లభాయిపటేల్ ఉపన్యాసకుడుగా నుండవచ్చును.

ప్రతిరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సంస్థ, అదిలేకున్న రాష్ట్రీయకాంగ్రెస్ అయిదుగురికి మించకుండా అభ్యర్థుల నంపవచ్చు. కిసాన్ ఉద్యమంలో శ్రద్ధగల అఖిలభారత కాంగ్రెస్‌సంఘ సభ్యులసభ బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యాలయంలో జూలై 7 తేది జరుగుతుంది. మంత్రివర్గాలు యెదుర్కొనవలసిన అతిముఖ్యమైన రైతుసమస్యలగూర్చి ఆలోచింతురు.

శ్రీ కస్తూరీదేవి గరల్సు హైస్కూలు

గత 20 తేది తెరువబడినది. విద్యార్థినులను యింకా చేర్చుకుంటున్నారు. త్వరగా చేర్పించండి. మోటార్‌వాన్ రెండువర్యాయములు టవునులో తిరిగి పిల్లలను తోడుకొస్తున్నది.

హాస్టలులో యింకా 10, 15 మంది విద్యార్థినులకు చోటున్నది. కొందరు కాలేజివిద్యార్థినులనుగూడ చేర్చుకున్నారు. —మా వి.

నెల్లూరు డిస్ట్రిక్టు కోర్టులో
Sos. No. 146/46.

శేట్ వసదాజీ తారాచంద్ అండ్‌కో:— వాది.
పొణకా సుబ్బారెడ్డి:— ప్రతివాది.

యీనెంబరు ప్రతివాది యీవాది కంపెనీపేరటికి తే 25—3—43 దిన వ్రాయించియిచ్చియుండే ప్రామిసరీనోటుబాకీ రు 69—12—6 లు వాది రాబట్టుకొనుటకు యీనెంబర్ను దావాచేసియున్నారు. సదరు దావాలో నోటీసునిమిత్తం 13—7—46 తేదికి వాయిదా వేశియున్నారు. యం. వి. సుబ్బారావు,
వాదిఅడ్వకేటు.

స్టోన్‌హౌస్‌పేట దర్గాభూమి కొనగూడదు

నెల్లూరుస్టోన్‌హౌస్‌పేట సాలెవీధిలో పులిఅరుగు పక్కీర్ల పీర్లదావిడి గోరీలమిట్ట యీపేర్లకు సంబంధించిన సుమారు 100 అంకణముల ఖాళీస్థలము పల్లీకు ముస్లింల సంస్థకు సంబంధించినదైయున్నది. యీస్థలమును కొంతమంది విక్రయించివేసి అక్రమలాభం పొందనుద్దేశించియున్నట్లు తెలియుచున్నది. గాన అట్లువిక్రయించుటకుగాని విక్రయించుకొనుటకుగాని ఎవ్వరికి ఏలాటి హక్కులులేవు. విక్రయు వగైరా పరాధీనములు చెల్లవు.

సయ్యదు కాశేషా.

—* మైసూర్ భవాని *—
హిందూ మిలిటరీ హోటల్

నెల్లూరు సంతువారివీధిలో పెద్ద భవనములో నూతన పద్ధతులతో త్వరలో యీ హోటల్ తెరువబడును. ఇందు లాడ్జింగ్, బోర్డింగ్‌గూడా స్నానపానాదులకు ప్రత్యేక ఏర్పాట్లుగలవు. శాకపాకాలు సరే, రీమ పాకాన్ని మరిపింప గలవు. వివరం తర్వాత.

—యం. కె. నాయుడు.

వెంకటగిరి దుష్పాలనలో

- పున్నేపల్లిచెర్వు దుర్గతి —
- చట్టముయొక్క నిస్సహాయత —
- ప్రభుత్వపు బేజవాబుదారీ —
- రైతుల దుర్గతి —

వెంకటగిరి డివిజన్‌లోచేరిన మేనకూరు 2 లీమ వరప్పాళెవుపాలెం 4 యర్రంశెట్టిఅంగ్రిగ 5. చిగురుపాడు 6 తిమ్మాజీఅంగ్రిగ 7 గ్రద్ధగుంట 8 పున్నేపల్లి యీ గ్రామాదులకు సమిష్టిగా సువర్ణముఖి నదిలోనుంచి పారుదలఅయ్యే మేనకూరు యేటికాల్వ పూడిపోయి నీరురాక యీగ్రామాదులలోని సుమారు 3000—0 యకరముల మాగాణీభూములు శిస్తు సుమారు రు. 20000-0-0 ధాన్యంసుక్తాలు సుమారు 7౹ పుట్లు చక్కగా పరింపుకాక అన్యాదప్పారు నుక్తిలబోవుచున్నవి. పరిపికివి సుమారు 12 మైళ్లవుంటవి. యీచెర్వును రైతులు అన్యాదప్పాటూ అనుజీంవల్ల త్రవ్వించినను చాలాపూడిపోయివున్నందున పార్యంకాక వెంకటగిరి యెస్టేటువారితో యెన్నిన ర్యాయములు చెవ్పుకున్నను రిపేరుచేయనందున యెస్టేటుక్యాంపు ఆక్టుననుసరించి రిపేర్లు చేయించవలసినదిగా 1940 సంవత్సరములో నెల్లూరుజిల్లా కలెక్టరుకు యీగ్రామాదులలోని రైతులందరు కలిసి పిటీషన్ దాఖలుచేసుకున్నాము. అందుమీద జిల్లా కలెక్టరు కొంతవరకువిచారించి యేపీమైనలాచేయకనే పెండింగులోవుంచియుండినారు. 1943 సం॥రం క్రొత్త యిరిగేషన్‌బిల్లు ప్రవేశపెట్టినారు. తిరుగా పదరు బిల్లుప్రకారం తక్షణం రిపేరుచేయించవలసినదిగా జిల్లాకలెక్టరువారికి పిటీషన్ దాఖలుచేసుకున్నాము. అందుమీద సూపరింటెండింగునుపంపి తనిఖీచేయించి వారివల్ల వకయెస్టిమేషన్ వేయబడినది. తర్వాత వెంకటగిరి యెస్టేటువారికి నోటీసు చేయబడినారు. వాయిదాలకోరి అటుయిటూజరిపి 1944 సం॥రంలో పదరుపనులు చేయించుటకు తమదగ్గర యెష్టాబ్లిష్‌మెంటులేదనియు గవర్నమెంటువారే పనులుచేయించిన యెడల తమకు అయ్యేఖర్చుయిస్తామనిచెప్పినట్లున్నా యుద్ధకాలమైనందున తమవద్దయుండే యింజనీర్లు వగైరాలు తీరుబడిలేదనే మొదలైన విషయములు పదరుకలెక్టరువారుచెప్పి చేయించకనే యిప్పటివరకు జరుపుచున్నారు. 1945 సం॥రంలోకూడా వర్షాలు తక్కువైనకారణముచుబట్టిన్నీవున్న చెరువులు రిపేర్లు లేక శిథిలావస్థలో వుండటబట్టిన్నీ యేటికాల్వ పూడిపోయివున్నందున రైతులమైన మేము యెంతశ్రమ తీసుకున్నను నీరురాక పేరుదాలక పైరులు యావత్తు దాదాభాగం నశించిపోయి కేవలం అల్పపంటలుమాత్రం ఫలించినవి. ఈసంవత్సరం పశువులకు గడ్డి మనుష్యులకు తిండికి గింజలు యిచ్చేలేక అల్లాడుచున్నారు. యిప్పుడు జరిగేసంవత్సరములో యింకా యేమివిపరీతములు బయలుదేరనున్నవో తెలియదు. మాయెస్టేటువారు చెర్వులుకాల్వలు రిపేర్లు చేయుటకు కావలయునని గవర్నమెంటువారివద్ద లక్షయాభైవేల రూపాయలు అప్పుతీసుకున్నారని కూడావినికిడి. ఎప్పుడు యీచెర్వు యేకాల్వ బాగుచేసారో తెలియదు. మద్రాస్ కాంగ్రెస్‌ప్రభుత్వం వారైనను కల్పించుకొని మాయెస్టేటులోని చెర్వులు కాల్వలు అయినను తక్షణం రిపేర్లు చేయించకపోతే యీకరువురోజులలో మేమెలా బ్రతికేదో ప్రభుత్వం వారే తెల్పవలసినదిగా మాప్రార్థన.

గు. వెంకటసుబ్బానాయుడు.

కోడూరు యువజనకాంగ్రెస్.

24 తేది కామిరెడ్డి వెంకురెడ్డిగారి అధ్యక్షతన కోడూరు యువకులంతాచేరి యువజనకాంగ్రెస్‌ను స్థాపించారు. నూతన సంవత్సరానికి శ్రీ వేల్లపాలెం చంద్రశేఖరరెడ్డిని అధ్యక్షుడుగాను, జలదంకి రమణారెడ్డిని కార్యదర్శిగాను, యింకా కొందరు సభ్యులను ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెసు ఆశయమగు రైతు—కూలీ—ప్రజారాజ్యస్థాపనకై రైతాంగంలో వ్యక్తంత్రాశయాల్ని విరివిగా ప్రచారం చేయుదురు గాక.

—బి. వి.

లోకాభిరామాయణం.

(1 వ పేజీ కొరవ.)

యోగమైనది. దొరలుసైతం దిగజారినారు. 'మాయీ పద్ధతికి అంగీకరించిన వారితోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పరుస్తాము' అని మైత్రీప్రాయిపర్కిన గంభీరోక్తులు విన్నవుడు, ఇన్నిగుండెలు ఈయన ఎప్పుడు సంపాదించుకున్నాడా? అని ఆశ్చర్యపడినాము. కాంగ్రెసు సంస్థను కాదని-ఇంతకథ నడిపి-తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరచేదానికి మైత్రీప్రాయికి గుండెలున్నయి? ఆఖరుకు ఆదికారులపై ఆధారపడి కేంద్రంలో కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తారట. మనుషులస్థానే బొమ్మలుపెట్టి, వ్యవహరిస్తారు, లేకుంటే నాయకుల పటాలు తగిలించేస్తే సరిపోదా?

ఆంధ్రరాష్ట్రపతి ఆచార్యరంగా ఇటీవల చేసిన రెండు సూచనలనుగూర్చి బాగా యోచించవలసిందని మా విజ్ఞప్తి అంగట్లో అన్నీవున్నయి........ అదే విధంగా ఆహారం అమెరికాలో, అర్జెంటైనాలో, కెనడా, న్యూజీలాండు దేశాలలోవున్నది. కాని మన కడి రానంటుంది. అతికష్టంమీద నాల్గుగింజలు రాలుతున్నయి. మన తోబుట్టువుల జావా రైతాంగం మినహా అన్నంలేక అల్లాడే మనకు స్వేచ్ఛగా ఆహారం పంపుదామనే ఆలోచన ఇతర దేశాల రైతాంగానికిలేదు. రచయిత్రి పెర్లెబక్ 'దొంక్లై క్రానికల్'లో ఇటీవల ప్రకటించిన అనేక వ్యాసరాజములు శ్రీ రంగాగారి సూచనను బలపరుస్తున్నవని మా అభిప్రాయం. అమెరికా రైతాంగానికి మన నిజస్థితితెలియదు. అక్కడి కోటీశ్వరుల రాజ్యానికి సరివర్ణ పద్ధతిలో రైతాంగాన్నికూడా నడుపుకవస్తారు. లేనివారికి ఉన్నవారు అన్నదానం చేయాలంటారు. ధర్మప్రభువులతత్వం! ఇది మన కర్తవ్యమనీ, విధ్యుక్త ధర్మమనీ మొదటినుంచి కడవరకుచెప్పరు.

ఇతరదేశాల సంగతి ఇంచుమించు ఇంతే. ఆ దేశాల రైతాంగానికి భారత రైతాంగ ప్రతినిధులు వముఖాన మనదేశ పరిస్థితి తెల్పవలెనని ఆచార్య రంగా సూచన. ఆగ్నేయ యూరపులోని రుమేనియా బల్గేరియా, యుగోస్లావియా, జెకోస్లోవాకియా దేశాలలో స్వతంత్ర రైతుద్యమాలు వర్ధిల్లినవి. సోవియట్ రష్యాలో పంట దాగాపండింది. ఇకమీద పండుతుందికూడా నిరంతరాయంగా, కాని సోవియట్ భూమీతుల పలుకుబడిలోని ఆ ప్రాంతాలకెక్కడికీ మనల్ని వెళ్లనీయరు. మొన్న ఆచార్య రంగా లండన్ వెళ్లినపుడే ఆయన 'సోవియట్. విరుద్ధప్రచారం' పామీదత్తు ధాయాని భయపెట్టింది. ఉత్తరోత్తర బోల్షివిక్ పికికిరి నడలి ఆసోవియట్ అభిప్రాయాలను కొంత సహించే పరిస్థితి ఏర్పడితే మినహా ఆ ప్రాంతమంతా మనకు దొరరానిచోటు. ఆ సోవియట్ మాటవేరు, సోవియట్ విరోధంవేరు. రెంటికీ తేడాలు తెలియక లోకంలో కామ్రేడ్లు విశేషం బాధపడిపోతున్నారు. ఈ బాధా నివారణమార్గం వుందో, లేదో?

ఆచార్య రంగాజీ రెండవసూచన అతి ముఖ్యంగా తక్షణం అందరు గమనించవలసింది. వస్తుపుష్కలం కాగానే లాభంలేదు. దానిని పొదుపుగా వాడుకోకపోతే, ఎంత సంపదగల సంసారమైనా ఎక్కిరాదు. మన పల్లెంలో, పట్నవాసాలలో, పెండ్లిండ్లకు ఎంత బడాయిఖర్చులు చేస్తారు! ఎందుకొచ్చిన బడాయిలు ఇవన్నీ? నాల్గు పెండ్లిండ్లకు కలిసి కట్టుగా ఖర్చు పెట్టుకుని, కావలసినవారు ఒకరికొకరు తోడుగా తోటనాలు, విదులు మొదలగు సాధారణమర్యాదల నడిపించుకోరాదా? నామాటవిని. ఇంతటమైనా ఆచార్యుని సలహా పాటించండి. వస్తువు పొదుపుగా వాడి, దేశాన్నిరక్షించి వరువునిల్పండి. ఆంధ్రరాష్ట్రపతి సంహా పెడచెవిని బడిండనిసింతకండి. అమాత్రం చెప్పినమాటవింటే మనం చెడిపోము.

బ్రిటీష్ విధానాన్ని ఆఫ్రికాలో, ఇండియాలో అమలుపరచే ప్రయత్నం చేస్తారట. ఎవరీ బిటీషా? ఇతరు అనేక యుద్ధాలుచేసి, 34.085 వ పర్యాయం విజయుడైనాడట. అమితఓపికతో అన్ని పరిశోధనలు చేసినాడు. గోధుమపంట, వాతావరణాన్ని లెక్కించి సర్వే సర్వత్రా పండగల పద్ధతిని ఈ 'సోవియట్ లేబర్ వీరుడు' కనిపెట్టినాడు. ప్రశంసనీయమైన ఈయనకృషినిమెచ్చి సోవియట్‌రాజ్యం పైని పేర్కొనిన బిరుదాన్ని ఈయనకు ప్రసాదించింది. ఈయన కృషిఫలితంగా యీసంవత్సరం రష్యాలో ఆహార శేషభాగా, ఫ్రెంచిరాజ్యానికి 5 లక్షల టన్నుల గోధుమ రష్యా సప్లయిచేస్తున్నది. సారవంతమైన భూమిలో ఎకరాకు 144 బుషెల్లపంట అవుతుందట. బుషెల్లు-పుట్లలెక్క రైతుకాంగ్రెసు వారినడగండి.

1843 లో రష్యా - జర్మనీ యుద్ధంలో రష్యాను రక్షించింది బిట్టీషా పరకమేనట 1929 లో ఈయన ఈపరిశోధనలను ఆరంభించాడట. కరువులేని స్రవంతాన్ని కల్పించవలెనని కలలుగన్నాడు. సోవియట్ ప్రభుత్వం యీ పరిశోధనకై 30 లక్షల హొనులు విరాళమిచ్చిందట. (హొను—16 రూపాయలు ఇంచుమించు).

స్వరాజ్‌దాయను భారతరాజ్యాంగ రచనాసంఘంలో ప్రాతినిధ్యంవహించవలెనని శ్రీ వివేకానందదత్తు మజుందార్ సూచన

నేతాజీ ఎక్కడో దాగివున్నాడనే ప్రథమ స్వతంత్రభారతప్రభుత్వ మాజీసభ్యుడు కరీంగనీసాహెబ్‌గారి విశ్వాసం. ఇది బాంకాక్ (సయాం) వార్త.

సుభాష్‌చంద్రబోస్‌గారి ఏకనాయకత్వాన్ని మితవాదులైన పార్వర్డు—సోషలిస్టు పక్షములు అంగీకరించవలసిందని పార్వర్డుబ్లాక్‌వారు షరతువిధించడమే ఉభయపక్షముల తక్షణ సమ్మేళనమునకు ఆటంకమని జయప్రకాశ నారాయణగారు ప్రకటిస్తున్నారు.

వైద్యం

స్తనసవృత్తము

పులుగుండ్ల నరిసింహశాస్త్రిగారు,

ఆయుర్వేదాచార్య.

ఆహారించునప్పుడన్నకణాంశముల్
వండ్ల సందులందు పాదుకొనును
వెంటవెంటవాని వెడలింపకుండిన
కడుగు పోట దుర్గంధమెచ్చును.

అంతలోక జంతుసంతానముచ్చేరి
బుట్టు; సంత దంతములు బలంబు
కోలుపోవు పుచ్చిపాలగు నూటాడు
దుష్పహత్రిదొందు, దొరలసాగు.

దంతములతెగాక దంతాశ్రయంబగు
మాంసమునకుగూడ హింసగలుగు
దుష్టరక్తపూయ దుర్గంధసంకుల
స్రావమెచ్చును నోట జాలువారు.

(సశేషము.)

ద॥ భా॥ ఆదివాసి మహాసభ

దక్షిణభారతదేశంలో అనేక సంవత్సరాలనుండి అటవీజీవితం నడుపుచున్న కోయ, కొండ, లంబాడీ, సుగాలీ వగైరాల అభ్యున్నతికొరకు పాటుబడుటకై 7—7—46 తేదిన నెల్లూరుకు 8 మైళ్లలో వుండే పల్లెపాడున డా॥ ఎ. అయ్యప్పన్ (యం. ఎ. పి. హెచ్. డి. మద్రాసు మ్యూజియం సూపరింటెండెంటు) గారధ్యక్షత, న్యాయశాఖామంత్రి శ్రీ. భాష్యంగారు సభనుప్రారంభింతురు.

పి. సి. రెడ్డి,
వ్యవస్థాపకుడు.

నాయకత్వము ప్రజాతంత్ర పద్ధతిపై సర్గుడుకలిసి సంయుక్తంగా నిర్మింపబడగలదని స్వకీయాభిప్రాయంగా జయప్రకాశనారాయణగారు ప్రకటించారు.

ఈప్రకటనలన్నిటి తాత్పర్యం నేతాజీ సుభాష్ చంద్రబోస్ సజీవుడనేగదా! చిరంజీవియై నేతాజీ వర్ధిల్లుగాక! అన్యకష్టములారవి అంటకుండుగాక!


ప్రతి ఒక్కరూ చూడాల్సిన చిత్రం

ప్రతిభావారి ★ ప్రఖ్యాతిగన్న చిత్రం

ముగ్గురు మరాటీలు

నెల్లూరు క్రొత్తహాల్లో 5 వ వారం

★ కన్నాంబ, కుమారి, జి. వి. సుబ్బారావు, నారాయణరావు, గాదేపల్లి, శివరావు ★



మిగత కేంద్రాలు ★ రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, విశాఖపట్నం, విజయనగరం, తెనాలి. ★

కుమారి కత్తిసామును కంఠ్లారచూడండి

Distributors for Circars & Ceded:

Poorna Pictures BEZWADA.

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.